సమయానుకూల కమిటీలు.. సభ్యుల్లో మార్పులు

శాసనాలు రూపొందించడం, విత్త పాలన, పరిపాలనను పర్యవేక్షించడం పార్లమెంటరీ వ్యవస్థలో ముఖ్య విధి. ప్రభుత్వ కార్యకలాపాలు, ప్రభుత్వ వ్యయ పరిణామం, నానాటికీ సాంకేతికమవుతున్న పాలనా ప్రక్రియ అంశాలన్నీ పార్లమెంటుకున్న విలువైన కాలంపై ఒత్తిడి తెస్తున్నాయి. అందువల్ల పార్లమెంటు తరపున కొంతమంది సభ్యులతో కమిటీలను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ పాలనపై, ప్రభుత్వ విత్త నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించడానికి ఈ కమిటీలు ఉపయోగపడుతాయి. ఆ వివరాలు తెలుసుకుందాం.



- భారత రాజ్యాంగంలో పార్లమెంటు కమిటీలకు సంబంధించి ప్రత్యేక నిబంధనలను ఏర్పరచ లేదు. కానీ ప్రకరణ 88, 105లో వీటి పరోక్ష ప్రస్తావన ఉంది.
- స్వాధికారాల గురించి ప్రస్తావించిన ఈ ప్రకరణలో, స్వాధికారాలు పార్లమెంటు కమిటీలకు కూడా వర్తిస్తాయని పేర్కొనడం జరిగింది.

లక్షణాలు – నిర్మాణం

- ఈ కమిటీలు సభ చేత ఎన్నుకోబడతాయి లేదా సభాధ్యక్షుల చేత ఎంపిక చేయబడతాయి.
- ప్రతి కమిటీ ఒక చైర్మన్ అధ్యక్షతన పని చేస్తుంది.
- కమిటీ తన నివేదికను స్పీకర్‌కు లేదా చైర్మన్‌కు సమర్పిస్తుంది.
- ప్రతి కమిటీ లోక్‌సభ/రాజ్యసభలచే సమకూర్చ బడిన కార్యాలయాన్ని వినియోగించుకుంటారు.
- పార్లమెంటరీ కమిటీ సభ్యత్వం ఆయా పార్టీల సంఖ్యా బలానికి అనుగుణంగా నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఉంటుంది.
- పార్లమెంటు కమిటీల్లోని సభ్యులను ఆయా సభల్లో ఒక తీర్మానం ద్వారా ఎన్నుకోవడంగాని లేదా సభాధ్యక్షులచేత నియమించబడటం గాని జరుగుతుంది.
- ఆర్థిక కమిటీలోని సభ్యులందరూ నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఎన్నికవుతారు.
- ఈ కమిటీల చైర్మన్‌ను సంబంధిత సభాధ్యక్షుడు నియమిస్తారు. ఒకవేళ సభాధ్యక్షుడు కమిటీలో సభ్యుడైతే అతడే ఆ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తాడు.
- కమిటీలోని మొత్తం సభ్యుల్లో 1/3 వంతును కోరమ్‌గా పరిగణిస్తారు.
- తమకు సహాయపడటానికి కొన్ని ఉపకమిటీలను కూడా పార్లమెంటరీ కమిటీలు నియమించుకోవచ్చు.

పార్లమెంటరీ కమిటీలు-రకాలు

దేశంలో రెండు రకాల కమిటీలున్నాయి.

1. స్థాయీ కమిటీలు (Standing Committee)
2. తాత్కాలిక కమిటీలు (Ad hoc Committee)

స్థాయీ కమిటీలు

- ప్రతి సంవత్సరం లేదా సమయానుకూలంగా ఆయా సభలు ఎన్నుకుంటాయి. ఇవి నిరంతరంగా పని చేస్తుంటాయి. సభ్యులు మాత్రం మారుతుంటారు. వీటిలో లోక్‌సభ, రాజ్యసభల నిష్పత్తి 2:1 లో ఉంటుంది.

తాత్కాలిక కమిటీలు

- అవసరానికి అనుగుణంగా ఆయా సమయాల్లో ఏర్పడతాయి. వీటిని సభాధ్యక్షులు సభల తీర్మానం ద్వారా ఏర్పాటు చేస్తారు. ఇవి తమ నివేదికను సమర్పించగానే రద్దవుతాయి.

స్థాయీ కమిటీలు రెండు రకాలు

ఎ. సాధారణ కమిటీలు
(Ordinary Committees)
బి. ఆర్థిక కమిటీలు
(Financial Committees)

- ఆర్థికేతర విషయాలను పరిశీలించే కమిటీలను సాధారణ కమిటీలంటారు. ఆర్థిక విషయాలను మాత్రమే పరిశీలించే కమిటీలను ఆర్థిక కమిటీలు అంటారు.
- స్థాయీ కమిటీలను విధుల పరంగా కింది విధంగా వర్గీకరించవచ్చు.
- విచారణ కమిటీలు- విజ్ఞాపన కమిటీ, స్వాధికారాల కమిటీ, ఎథిక్స్ కమిటీ.
- నియంత్రణ, పర్యవేక్షణ కమిటీలు- ప్రభుత్వ వాగ్దానాలపై కమిటీ, దత్త శాసనాలపై కమిటీ, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ కమిటీ, మహిళా సాధికారిక కమిటీ, లాభదాయక పదవులపై కమిటీ.
- రోజువారీ కార్యక్రమాలు, సభా వ్యవహారాల కమిటీలు- రూల్స్ కమిటీ, సభ్యుల గైర్హాజరు కమిటీ, ప్రైవేట్ మెంబర్స్ బిల్లులపై కమిటీ, సభా వ్యవహార సలహా కమిటీ.
- హౌస్‌కీపింగ్ కమిటీలు లేదా సేవా కమిటీలు- జనరల్ పర్పస్ కమిటీ, హౌస్ కమిటీ, లైబ్రరీ కమిటీ, సభ్యుల జీతభత్యాలు, అలవెన్సుల కమిటీ.

ఆర్థిక కమిటీలు

ప్రభుత్వ ఖాతాల కమిటీ

- ఇది పార్లమెంటరీ కమిటీల్లో అతి ప్రాచీనమైన కమిటీ. ఈ కమిటీని 1921లో ఏర్పాటు చేశారు. ఇది పార్లమెంటరీ సంయుక్త కమిటీ. ఇందులో మొత్తం 22 మంది సభ్యులుంటారు. 15 మంది లోక్‌సభ నుంచి, ఏడుగురు రాజ్యసభ నుంచి ఆయా సభల సభ్యులచేత నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఒక సంవత్సర కాలానికి ఎన్నికవుతారు.
- సాధారణంగా రెండు సంవత్సరాల వరకు కొన సాగుతారు. మంత్రులు ఈ కమిటీల్లో ఉండటా నికి అర్హులు కాదు. ఈ కమిటీ చైర్మన్‌ను లోక్‌సభ స్పీకర్ నియమిస్తారు.
- అయితే 1967లో ప్రారంభమైన ఒక సంప్ర దాయం ప్రకారం లోక్‌సభలో ప్రతిపక్ష పార్టీకి చెందిన ఒక సభ్యుడిని చైర్మన్‌గా నియమిస్తున్నారు.

ప్రభుత్వ ఖాతాల కమిటీ-విధులు

- కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలను ఆధారంగా చేసుకొని కింది అంశాలను పరిశీలిస్తుంది.
- ఖాతాల్లో చూపిన వ్యయం, చట్టబద్ధంగా ఉద్దేశించబడిన అంశాల కోసం ఖర్చు పెట్టారా లేదా అని పరిశీలించడం.
- పార్లమెంటు ఆమోదించిన ఉపకల్పన బిల్లును అనుసరించి ప్రభుత్వ వ్యయం ఉన్నదో లేదో పరిశీలించడం.
- పునర్ వ్యయం నిబంధనల మేరకు అర్హత కలిగిన అధికారుల ఆజ్ఞానుసారంగా జరిగిందో లేదో పరిశీలించడం.
- ప్రభుత్వ, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థలపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఇచ్చిన నివేదికలను పరిశీలించడం.
- ఈ కమిటీకి సాంకేతిక, ఇతరత్రా సలహాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అందిస్తారు. అందుకే ఇతన్ని ఈ కమిటీకి మార్గదర్శకుడిగా, తత్వవేత్తగా పరిగణిస్తారు.

అంచనాల కమిటీ (Estimates Committee)

- అంచనాల కమిటీని 1950లో నాటి ఆర్థిక మంత్రి జాన్ మథాయ్ సిఫారసు మేరకు పార్లమెంటు ఏర్పాటు చేసింది. ఇందులో 30 మంది సభ్యులుంటారు. సభ్యులందరూ ఒక సంవత్సర కాలానికి లోక్‌సభ నుంచి మాత్రమే ఎన్నికవుతారు.
- మంత్రులు ఇందులో సభ్యులుగా ఉండరాదు. ఈ కమిటీ చైర్మన్‌ను స్పీకర్ నియమిస్తారు. సంప్రదాయంగా మూడు సంవత్సరాలు కొనసాగుతారు. అనగా 1/3వ వంతు మంది పదవీ విరమణ చేస్తారు.

విధులు

- ప్రభుత్వ అంచనాలను దృష్టిలో పెట్టుకుని పొదుపును పాటించడం, వ్యవస్థలను అభివృద్ధిపరచడం, పాలనా రంగంలో సంస్కరణలను సూచించడం.
- పొదుపును పెంపొందించడానికి ప్రత్యామ్నాయ విధానాలను సూచించడం.
- ఆయా అంచనాల కింద కేటాయించిన నిధులు, దాని పరిధిలో ఉందో లేదో పరిశీలించడం.
- అంచనాలు ఏ రూపంలో పార్లమెంటుకు సమర్పించాలో సూచించడం.
- అంచనాల సంఘం తన నివేదికను లోక్‌సభకు సమర్పిస్తుంది. ప్రస్తుత చైర్మన్ ఎం.ఎన్.జోషి

గమనిక: ప్రభుత్వ ఖాతాల కమిటీని అంచనాల కమిటీని 'కవలల కమిటీ' అంటారు. కారణం ఈ రెండు కమిటీల విధుల్లో తేడా ఉండకపోవడమే. అలాగే దీన్ని 'నిరంతర పొదుపు కమిటీ' అని కూడా అంటారు.

ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ
(Committee on Public Undertakings)

- ఈ కమిటీ 1964లో కృష్ణ మీనన్ కమిటీ సలహా మేరకు ఏర్పాటు చేశారు. మొదట్లో 1974 వరకు ఇందులో 15 మంది సభ్యులు మాత్రమే ఉండే వారు. ప్రస్తుతం 22 మంది సభ్యులున్నారు. ఇందులో 15 మంది లోక్‌సభ నుంచి, ఏడుగురు రాజ్యసభ నుంచి నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఎన్నికవుతారు. కమిటీ చైర్మన్‌ను స్పీకర్ నియమిస్తారు. మంత్రులు సభ్యులుగా ఉండొద్దు.

విధులు

- ప్రభుత్వరంగ సంస్థల నివేదికలను, ఖాతాలను పరిశీలించుట
- ప్రభుత్వరంగ సంస్థలకు సంబంధించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికను పరిశీలించుట
- ప్రభుత్వరంగ సంస్థలు తమ కార్యకలాపాలను వ్యాపార సరళిని సమర్థంగా నిర్వహిస్తున్నాయో లేదో పరిశీలించుట, ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించి ఇతర విధులను నిర్ణయించుట.

సాధారణ కమిటీలు

సభా వ్యవహారాల సలహా కమిటీ

- ఉభయ సభలకు వేర్వేరుగా ఈ కమిటీలుంటాయి.
- లోక్‌సభలో ఈ కమిటీలో 15 మంది సభ్యులు ఉంటారు.
- రాజ్యసభలో ఈ కమిటీలో 11 మంది సభ్యులు ఉంటారు.
- నిర్ణీత కాలపరిమితి ఉండదు.
- వీరిని ఆయా సభాధ్యక్షులు నియమిస్తారు.
- ఈ కమిటీలకు ఆయా సభాధ్యక్షులే హోదారీత్యా చైర్మన్‌గా ఉంటారు.
- శాసన సంబంధమైన సభా కార్యకలాపాలకు ఎంత సమయాన్ని వినియోగించాలో ఈ కమిటీ నిర్ణయిస్తుంది.

విజ్ఞాపన కమిటీ

- లోక్‌సభలో 15 మంది, రాజ్యసభలో 10 మంది సభ్యులుంటారు.
- ఈ కమిటీ చైర్మన్‌లను ఆయా సభా కమిటీ అధ్యక్షులే నియమిస్తారు.
- నిర్ణీత కాలపరిమితి ఉండదు.
- ఉభయ సభలకు, పౌరులు సమర్పించిన విజ్ఞాపనలు పరిశీలించి వాటిని ఏ విధంగా పరిష్కరించాలో సూచన చేస్తుంది. ఈ కమిటీని 'అంబుడ్స్‌మన్' లేదా 'నిఘా కమిటీ' అంటారు.

సభా హక్కుల కమిటీ

- లోక్‌సభలో 15 మంది, రాజ్యసభలో 10 మంది సభ్యులుంటారు.
- ఉభయసభలకు వేర్వేరుగా కమిటీలుంటాయి. సభ్యులను సభాధ్యక్షులు నియమిస్తారు. ఈ కమిటీ అర్ధన్యాయ సంబంధమైన విధులను నిర్వహిస్తుంది.
- నిర్ణీత కాలపరిమితి ఉండదు.
- విస్తృత అధికారాలను కలిగి ఉంటుంది.
- పార్లమెంటు సభ్యుల హక్కులను హోదాలను పరిరక్షిస్తుంది.

ప్రభుత్వ హామీల కమిటీ

- ఉభయ సభలకు విడివిడిగా ప్రభుత్వ హామీల కమిటీ ఏర్పాటు జరుగుతుంది. లోక్‌సభలో 15 మంది, రాజ్యసభలో 10 మంది సభ్యులుంటారు.
- ఒక సంవత్సర కాలపరిమితి ఉంటుంది.
- ప్రశ్నోత్తరాల సమయంలో బిల్లుల మీద, తీర్మానాల మీద, చర్చలు జరిగేటప్పుడు మంత్రులు అనేక రకాలైన హామీలు ఇస్తుంటారు.
- ఈ హామీల అమలు, మొదలగు విషయాలను పరిశీలిస్తుంది.

దత్తశాసనాల కమిటీ (నియోజిత శాసనాల కమిటీ)

- ఈ కమిటీ కూడా ఉభయ సభలకు వేర్వేరుగా ఉంటుంది. ప్రతి సభలోను వీరిని ఆయా సభాధ్యక్షులు నియమిస్తారు.
- 15 మంది సభ్యులుంటారు, మంత్రులు ఇందులో సభ్యులుగా ఉండొద్దు.
- ఒక సంవత్సర కాలపరిమితి ఉంటుంది.
- పార్లమెంటు కార్యనిర్వాహక వర్గానికి దత్తత చేసిన శాసనపరమైన అంశాలను, వాటి నిర్మాణంలో ఉన్న చట్టబద్ధతను పరిశీలించడం, లోగడ రూపొందించిన చట్టాల సవరణకు సంబంధించిన ఉత్తర్వులను సభకు సమర్పించేందుకు తగిన అవకాశాలు ఉండేటట్లు చూడటం ఈ కమిటీ ముఖ్య విధులు.
- ఈ కమిటీని జి.వి.మౌలాంకర్ 'పార్లమెంటు విధుల రక్షణకర్త'గా పేర్కొన్నారు.

షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ సంఘం

- ఇది ఉభయ సభలతో కూడుకున్న సంయుక్త కమిటీ. ఇందులో మొత్తం 30 మంది సభ్యులుంటారు. వీరిలో 20 మంది లోక్‌సభ నుంచి, 10 మంది రాజ్యసభ నుంచి ప్రాతినిధ్యం వహిస్తారు.
- ఒక సంవత్సర కాలపరిమితి ఉంటుంది.
- సభ్యులను ఆయా సభలు ఎన్నుకుంటాయి. రాజ్యాంగపరంగా చట్టపరంగా షెడ్యూల్డ్ కులాలు, తెగలకు కల్పించిన రక్షణలను, సౌకర్యాలను ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుతెన్నులను పరిశీలిస్తుంది.

ప్రైవేటు మెంబరు బిల్లుల కమిటీ

- ఇది లోక్‌సభకే ఉద్దేశించిన ప్రత్యేక కమిటీ. ఒక సంవత్సర కాలపరిమితి ఉంటుంది. రాజ్యసభలో ఈ కమిటీ ఉండదు.
- డిప్యూటీ స్పీకర్‌తో కలుపుకొని 15 మంది సభ్యులుంటారు.
- డిప్యూటీ స్పీకర్ ఈ కమిటీకి చైర్మన్‌గా ఉంటారు.
- ప్రైవేటు మెంబర్ల బిల్లులను పరిశీలించి సూచనలిస్తుంది.

రూల్స్ కమిటీ

- లోక్‌సభకు, రాజ్యసభకు వేర్వేరు కమిటీలుంటాయి. లోక్‌సభలో 15 మంది సభ్యులు, రాజ్యసభలో 16 మంది సభ్యులుంటారు.
- కాలపరిమితి ఉండదు. ఆయా సభాధ్యక్షులే ఈ కమిటీలకు హోదారీత్యా చైర్మన్‌లుగా ఉంటారు.
- ఈ కమిటీ సభా కార్యక్రమాలకు సంబంధించిన నియమ నిబంధనలపై తగిన సవరణలను సూచిస్తుంది.

జనరల్ పర్పస్ కమిటీ

- ఉభయ సభలకు విడివిడిగా ఈ కమిటీలుంటాయి. స్పీకర్ లేదా చైర్మన్‌లు వీటికి అధ్యక్షత వహిస్తారు. కాలపరిమితి ఉండదు.
- ఇందులో ఇతర సభ్యులతో పాటు డిప్యూటీ స్పీకర్, డిప్యూటీ చైర్మన్లు, స్థాయీ సంఘాల చైర్మన్లు సభ్యులుగా ఉంటారు.
- ఆయా పార్లమెంటు కమిటీల పరిధిలోకి రాని విషయాలను, అవసరాన్ని బట్టి ఈ కమిటీకి నివేదిస్తారు.

లైబ్రరీ కమిటీ

- ఇది సంయుక్త కమిటీ. తొమ్మిది మంది సభ్యులుంటారు. లోక్‌సభ నుంచి ఆరుగురు, రాజ్యసభ నుంచి ముగ్గురు సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తారు.
- ఈ కమిటీ పార్లమెంటు లైబ్రరీ, అందులోని వసతులు, సేవలకు సంబంధించిన విషయాలను పరిశీలిస్తుంది.
- ఒక సంవత్సర కాలపరిమితి ఉంటుంది.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

పోటీ పరీక్షల ప్రత్యేకం
పాలిటీ

విద్య, ఉద్యోగ సమాచారం

మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో...

మెదక్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఫిక్స్‌డ్ టర్మ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 86
- పోస్టులు: జూనియర్ మేనేజర్, డిప్లొమా టెక్నీషియన్, అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్
- విభాగాలు: మెకానికల్, ప్రొడక్షన్, హెచ్‌ఆర్, టూల్ డిజైన్, మెటలర్జీ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: డిసెంబర్ 1
- వెబ్‌సైట్: https://avnl.co.in

సీబీఐలో...

సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)లో కింది ఖాళీల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ప్రకటన విడుదల చేసింది.

- మొత్తం ఖాళీలు: 27
- పోస్టులు: అసిస్టెంట్ ప్రోగ్రామర్
- అర్హతలు: బీఈ/బీటెక్ లేదా డిగ్రీలో సీఎస్/ఎలక్ట్రానిక్స్/ ఈసీఈతోపాటు రెండేండ్ల అనుభవం ఉండాలి. లేదా పీజీ ఉత్తీర్ణత.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 28
- వెబ్‌సైట్: https://www.upsc.gov.in

జీఆర్ఎస్ఈలో...

గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ లిమిటెడ్ (జీఆర్ఎస్ఈ)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 24
- పోస్టులు: సీనియర్ మేనేజర్, మేనేజర్, డిప్యూటీ మేనేజర్, ప్రాజెక్ట్ సూపరింటెండెంట్, డీజీఎం
- విభాగాలు: టెక్నికల్, మెడికల్, ఫైనాన్స్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 18
- వెబ్‌సైట్: https://grse.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : కరెంట్ అఫైర్స్, చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

ఆత్మగౌరవ ఉద్యమాన్ని ఎవరు ప్రారంభించారు ?

ఆధునిక భారతదేశ చరిత్ర

నవంబర్ 05 తరువాయి

సాంఘిక, సాంస్కృతిక ఉద్యమాలు

229. వ్యక్తులు, వారి రచనలను సరిగా జతచేయండి.

1. స్వామి దయానంద సరస్వతి — ఎ. గిఫ్ట్ టు మోనోథియిస్ట్
2. కేశవచంద్ర సేన్ — బి. బ్రహ్మో ధర్మ
3. దేవేంద్రనాథ్ ఠాగూర్ — సి. శ్లోక
4. రాజా రామ్మోహన్ రాయ్ — డి. సత్యార్థ ప్రకాశిక

ఎ) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
బి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
డి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

230. ఆర్య సమాజ ఉద్యమాన్ని 'భారత జాతీయ తొలి పొంగు'గా అభివర్ణించింది?

ఎ) లాలా లజపతి రాయ్
బి) స్వామి దయానంద సరస్వతి
సి) ఏ ఆర్ దేశాయ్
డి) సర్వేపల్లి రాధాకృష్ణన్

231. ఆర్య సమాజ స్థాపకుడైన దయానంద సరస్వతి ఏమని పిలుపునిచ్చాడు?

ఎ) స్వరాజ్యం జన్మ హక్కు
బి) డూ ఆర్ డై
సి) వేదాలకు తరలిపొండి
డి) వేదాలను త్యజించండి

232. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.

1. ఆర్య సమాజం ముఖ్య ఉద్దేశం వేద సంస్కృతి రక్షణ. దయానంద సరస్వతి రచించిన సత్యార్థ ప్రకాశిక గ్రంథం ఆర్యసమాజం ప్రామాణిక గ్రంథంగా గుర్తించబడింది
2. దేశంలో 'స్వరాజ్య' అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించిన సంస్థగా ఆర్య సమాజం చరిత్రలోకి ఎక్కింది
3. 'హరిజన్' అనే పదం మహాత్మాగాంధీ కంటే ముందు దయానంద సరస్వతి ఉపయోగించాడన్నది జగద్విదితం

ఎ) 1 బి) 1, 2, 3
సి) 2 డి) 1, 2

233. దయానంద సరస్వతి 'శుద్ధి ఉద్యమం' ఏ లక్ష్యం దిశగా పనిచేసింది?

ఎ) బాలబాలికల సహవిద్య కోసం కృషి
బి) దేశభాషగా ఆంగ్ల భాష కావాలని ఉద్యమం
సి) ఇతర మతాల్లోకి మారిన హిందువులను తిరిగి హిందూ మతంలోకి తీసుకురావడం
డి) అంటరానితనాన్ని రూపుమాపడం

234. కింది వాటిలో సరైనది గుర్తించండి.

ప్రతిపాదన (ఎ) : స్వామి దయానంద సరస్వతి మరణం తర్వాత 1892లో ఆర్య సమాజం రెండు వర్గాలుగా చీలిపోయింది

కారణం (ఆర్) : దేశంలో బోధనా భాషగా ఏది ఉండాలన్న అంశంపై భిన్నాభిప్రాయాలతో ఆర్య సమాజం గురుకుల వర్గం, కళాశాల వర్గంగా విడిపోయాయి

ఎ) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
బి) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
సి) (ఎ) సరైనది, (ఆర్) సరైన వివరణ కాదు
డి) (ఎ) సరైనది కాదు, (ఆర్) సరైన వివరణ

235. ఏ నగరంలో ఆర్య సమాజం స్థాపనకు నిత్యానంద సరస్వతి కృషి చేశారు?

ఎ) కలకత్తా బి) బొంబాయి
సి) మద్రాసు డి) హైదరాబాద్

236. ఆర్యులు టిబెట్ నుంచి వచ్చారని పేర్కొన్నది ఎవరు?

ఎ) దయానంద సరస్వతి
బి) కేశవచంద్ర సేన్
సి) ఈశ్వర చంద్ర విద్యా సాగర్
డి) జవహర్‌లాల్ నెహ్రూ

237. కింది వాటిలో సరికానిది గుర్తించండి.

1. ప్రార్థనా సమాజ సభ్యుడైన విఠల్ రాజీ షిండే 1906లో 'డిప్రెస్ట్ క్లాసెస్ మిషన్ ఆఫ్ ఇండియా' సంస్థను స్థాపించాడు. ఈ సంస్థ బడుగు జాతుల సముద్ధరణకు కృషి చేసి గాంధీజీ హరిజనోద్యమానికి స్ఫూర్తినిచ్చింది
2. గురజాడ అప్పారావు ప్రార్థనా సమాజాన్ని దక్షిణ భారతదేశంలో విస్తరింప చేశారు
3. దేశంలోనే తొలి చట్టబద్ధ వితంతు వివాహాన్ని 1858లో కేశవచంద్ర విద్యాసాగర్ కలకత్తాలో నిర్వహించాడు

ఎ) 1 బి) 2
సి) 3 డి) 1, 3

238. దేశంలో తొలిసారి మహిళా విశ్వవిద్యాలయాన్ని 1916లో బొంబాయి (పుణె)లో స్థాపించింది?

ఎ) డీకే కార్వే
బి) ఆనంద బోస్
సి) ఫ్రాన్సిస్‌కో అరుండలే
డి) కేశవచంద్రసేన్

239. కేశవచంద్ర సేన్ స్థాపించిన సంఘం?

ఎ) థియోసాఫికల్ సొసైటీ ఆఫ్ ఇండియా
బి) భారత సంస్కరణల సంఘం
సి) భారతీయ మహిళా విద్యా సంఘం
డి) ఆత్మీయ సంఘం

240. ఆధునిక భారతకాలంలో కింది ఏ ఇద్దరు 'శూద్రుల, మహిళ విద్య'కు కృషి చేశారు?

ఎ) గాంధీ, కస్తూర్బా
బి) నెహ్రూ, కమలా నెహ్రూ
సి) జోతిరావ్ పూలే, సావిత్రాబాయి పూలే
డి) అంబేద్కర్, రమాబాయి అంబేద్కర్

241. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిన వారు?

ఎ) రామస్వామి నాయకర్
బి) బీఆర్ అంబేద్కర్
సి) సుభాష్ చంద్రబోస్
డి) జ్యోతిబాయి పూలే

242. రామకృష్ణ పరమహంస స్మృత్యర్థం రామకృష్ణ మిషన్‌ను స్థాపించింది?

ఎ) ఈశ్వరచంద్ర ఛటోపాధ్యాయ
బి) దయానంద సరస్వతి
సి) స్వామి వివేకానంద
డి) స్వామి రామానంద తీర్థ

243. రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన 'జనగణమన' గీతం తత్వబోధిని పత్రికలో ఏ శీర్షికన ప్రచురితమయ్యింది?

ఎ) జాతీయ గీతం బి) లోక్ గీత్
సి) స్వదేశ్ డి) భాగ్యవిధాత

244. కింది వాటిలో సరైనది గుర్తించండి.

ప్రతిపాదన (ఎ) : మహారాష్ట్రలో సాంఘికోద్యమానికి మూల పురుషుడు మహదేవ గోవింద రనడే

పోటీ పరీక్షల ప్రత్యేకం
చరిత్ర బిట్స్

కారణం (ఆర్) : రనడే మహారాష్ట్రలో ప్రార్థన సమాజ స్థాపకుడు. కుల, మత వైషమ్యాలను, సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి జీవితాన్ని అంకితం చేశాడు. ఈయన్ను మహారాష్ట్ర సాంస్కృతిక ప్రవక్తగా కీర్తిస్తారు

ఎ) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
బి) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
సి) (ఎ) సరైనది, (ఆర్) సరికాదు
డి) (ఎ) సరైనది కాదు, (ఆర్) సరికాదు

245. పండిత రమాబాయి దేశంలోనే మొదటి వితంతు వసతి గృహాన్ని ఏ పేరున బొంబాయిలో ఏర్పాటు చేశారు?

ఎ) శక్తి సదన్ బి) శారదా సదన్
సి) వితంతు నివాస్ డి) శాంతి సదన్

246. 19వ శతాబ్దంలో మహిళా హక్కుల కోసం పోరాడిన మొదటి కార్యకర్తల్లో ఒకరిగా గుర్తింపు పొందినవారు?

ఎ) పండిత రమాబాయి సరస్వతి
బి) అనీ బీసెంట్
సి) రమాబాయి రనడే
డి) పైవారెవరూ కాదు

247. వ్యక్తులు వారి అసలు పేర్లను సరిగా జతచేయండి.

1. దయానంద సరస్వతి — ఎ. మూల శంకర్
2. రామకృష్ణ పరమహంస — బి. గంగాధర్ చటోపాధ్యాయ
3. స్వామి వివేకానంద — సి. నరేంద్రనాథ్ దత్తా
4. అనీ బీసెంట్ — డి. అనీ ఉడ్

ఎ) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
బి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

డి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

248. డి. కేశవ్ కార్వే ఏ సంవత్సరంలో 'భారత రత్న' లభించింది?

ఎ) 1958 బి) 1959
సి) 1960 డి) 1961

249. స్వామి వివేకానంద జన్మదినం జనవరి 12న ఏ దినోత్సవంగా జరుపుకొంటారు?

ఎ) యువజన దినోత్సవం
బి) క్రీడాదినోత్సవం
సి) సంస్కరణ దినోత్సవం
డి) కార్మిక దినోత్సవం

250. 'బెంగాల్ విప్లవానికి రూసో వంటివాడు' అని వివేకానందుడిని ప్రశంసించిన వారు?

ఎ) సర్వేపల్లి రాధాకృష్ణ
బి) మార్గరెట్ నోబెల్
సి) బినయ్ కుమార్ సర్కార్
డి) అనీ బీసెంట్

251. రామకృష్ణ పరమహంస ఇచ్చిన నినాదాన్ని గుర్తించండి.

ఎ) వేదాలకు తరలిపొండి
బి) మానవ సేవే మాధవ సేవ
సి) భారతదేశం భారతీయులదే
డి) నిర్వహించు లేదా నిష్క్రమించు

252. వ్యక్తులు వారి రచనలను సరిగా జత చేయండి.

1. స్వామి వివేకానంద — ఎ. ద గోస్పెల్ ఆఫ్ ఎథియిజం
2. అనీ బీసెంట్ — బి. కర్మయోగ
3. బంకించంద్ర చటర్జీ — సి. ఎట్ ద ఫీట్ ఆఫ్ ద మాస్టర్
4. జిడ్డు కృష్ణమూర్తి — డి. ఆనంద మఠ్

ఎ) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
బి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
డి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

253. శశిపాద బెనర్జీ 1874లో స్థాపించిన మొదటి కార్మిక పత్రిక ?

ఎ) న్యూ ఇండియా బి) కామన్ వీల్
సి) శ్రమ జీవి డి) కార్మిక్ లోక్

254. 1887లో దేశంలో మొదటి వితంతు శరణాలయాన్ని కలకత్తాలో స్థాపించిందెవరు?

ఎ) శశిపాద బెనర్జీ
బి) రాధాకాంత్ దేవ్
సి) పండిత రమాబాయి సరస్వతీ
డి) రాజా రామ్మోహన్ రాయ్

255. కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.

1. రాజారామ్మోహన్ రాయ్‌ను తీవ్రంగా వ్యతిరేకించిన వ్యక్తి రాధాకాంత్ దేవ్
2. రాజా రామ్మోహన్ రాయ్‌కి వ్యతిరేకంగా ఇతను సమాచార చంద్రిక అనే పత్రిక నడిపి ప్రచారం చేశాడు
3. అంతేకాక ఇతను 1829లో బ్రహ్మ సమాజానికి వ్యతిరేకంగా 1829 లో కలకత్తాలో సనాతన హిందూ ధర్మసభను స్థాపించాడు

ఎ) 1 బి) 2
సి) 3 డి) 1, 2, 3

256. 'సత్యమేవ జయతే' ఎవరి సిద్ధాంతం?

ఎ) మహాత్మా గాంధీ
బి) దయానంద సరస్వతి
సి) రామకృష్ణ పరమహంస
డి) వివేకానంద

257. హిందీని జాతీయ భాషగా ప్రకటించాలని పేర్కొన్న మొదటి వ్యక్తి ?

ఎ) దయానంద సరస్వతి
బి) గోవింద రనడే
సి) ఈశ్వర చంద్ర విద్యా సాగర్
డి) శశిపాద బెనర్జీ

258. కింది వ్యక్తులు వారికి సంబంధించిన అంశాలను జతచేయండి.

1. మార్గరెట్ నోబుల్ — ఎ. వందేమాతరం గీతం
2. అనీ బీసెంట్ — బి. రుషి వ్యాలి
3. బంకించంద్ర చటర్జీ — సి. సిస్టర్ నివేదిత
4. జిడ్డు కృష్ణమూర్తి — డి. హోం రూల్ లీగ్ ఉద్యమం

ఎ) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
బి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి